<u>**Blood Donation Programme**</u>

**RGUKT, R K Valley** **25 th September, 2018**

'Mega Blood Donation Programme' was organized by the NSS wing of RGUKT, R K Valley. Dr. Amarendra Kumar Sandra inaugurated the camp and revealed the importance of blood for our life. He also stated that donating blood is equal to saving the precious life of a dying man. He also appreciated the Red Cross Society and other voluntary organizations for collecting, preserving and utilizing them to save the lives of people.Representatives of the organizations felicitated the authorities of RGUKT, Director and Administrative Officer,
Ms. Rathna Kumari. NSS Coordinator, Mr. Bhaskaraiah, NSS Programme Officers, Mr.Konda Reddy, Ms. Koteswari, Mr.Brahmanandaiah, teaching staff Mr. Viswanadh, other staff and students of R K Valley and Ongole Campuses had participated.

**Photos of the events:**

## వేంపల్లె ట్రిపుల్ ఐటీలో రక్తదాన శిబిరం



**వేంపల్లె, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :**
మండలంలోని ఇడుపులపాయలో ఉన్న ట్రిపుల్ ఐటీ నందు మంగళవారం ఇన్‌చార్జి డైరెక్టర్ అమరేంద్రకుమార్ సంద్ర రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ట్రిపుల్ ఐటీలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అలాగే రక్తదానం ద్వారా ప్రతి మనిషి రక్తదానం ఇవ్వాలని, ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రత్నకుమారి, భాస్కరయ్య, బ్రహ్మానందయ్య, కోటేశ్వరి, కొండారెడ్డి, విశ్వనాథ్, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్‌ఐటీలో మెగా వైద్యశిబిరం

వేంపల్లె, సెప్టెంబరు 25 : రక్తదానం ప్రాణదానంతో సమానమని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ ఇన్‌చార్జి డైరెక్టర్ అమరేంద్రకుమార్ సంద్ర పేర్కొన్నారు. మండలంలోని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో మంగళవారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది ఈ రక్తదానం చేశారు. 105 మంది కడప బోగాపార్వతమ్మ రక్తదాన సంస్థకు 95 మంది కడప రెడ్‌క్రాస్ సొసైటీకి రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ప్రాణాపాయస్థితిలోను, అనారోగ్యంతో, రక్తహీనతతో మృత్యువుకు చేరువ అవుతున్న అభాగ్యులకు ప్రాణాలను పోసినట్లేనన్నారు. రక్తదానాన్ని సేకరించి నిల్వ చేస్తూ పదిమంది ప్రాణాలు కాపాడుతున్న స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బోగా చెంచయ్య, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు ట్రిపుల్‌ఐటీ అధికారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ రత్నకుమారి, కోఆర్డినేటర్ భాస్కరయ్య, బ్రహ్మానందయ్య, కోటేశ్వరి, రమేష్, కొండారెడ్డి, విశ్వనాధ్, భూపతిరావు, మల్లేశ్వర్‌రావు, మునిరాజు, డాక్టర్ గోపీనాథ్, ఆనంద్‌కుమార్, సురేష్‌బాబు, సురేంద్ర, మీరావల్లి, అనిల్‌కుమార్ తదితరులతో పాటు ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీల విద్యార్థులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు




# రక్తదానం..ప్రాణదానం

**వేంపల్లి, న్యూస్‌టుడే :** రక్తదాతలే ప్రాణదాతలని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ డైరెక్టరు అమరేంద్రకుమార్ పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మంగళవారం ట్రిపుల్‌ఐటీలో బోగా పార్వతమ్మ రక్తదాన సంస్థ, రెడ్‌క్రాస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం ఇవ్వడం కంటే మించిన పుణ్యకార్యం ఏమీ ఉండదన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అందులో రక్తం అందక మృతిచెందే వారు అధికంగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా రెండు రక్తదాన సంస్థలకు విద్యార్థులు, సిబ్బంది కలిపి 200 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు బోగా చెన్నయ్య, భూపతిరావు, మరికొందరు డైరెక్టరు, ఏవో రత్నకుమారిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త భాస్కరయ్య, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎం.ఎస్.బ్రహ్మానందయ్య, కోటేశ్వరి, రమేష్, కొండారెడ్డి, విశ్వనాథ్, ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు పాల్గొన్నారు.




శిబిరంలో రక్తదానం చేస్తున్న ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు